# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 23 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 11 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## సోషల్ మీడియా పోస్టులపై అక్రమ కేసులు చెల్లవు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) పోస్టులపై రాష్ట్ర ప్రభుత్వం అడ్డగోలుగా కేసులు పెడుతున్న తీరుకు తెలంగాణ హైకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. అక్రమ కేసులు పెట్టడం ఏమాత్రం చెల్లదని హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులతో పాటు చట్టాల స్ఫూర్తితోనే పోలీసులు పని చేయాలని ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు అప్రజాస్వామిక పద్ధతులతో సోషల్ మీడియా యాక్టివిస్టులను అణచివేయాలని చూస్తున్న ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా మారింది.


# 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

### రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు- చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ

..మిగతా 2లో







# రాజీనామా ప్రసక్తే లేదు

### ఏం చేసుకుంటారో చేసుకోండి: రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

### ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదని స్పష్టం చేసిన రాజాసింగ్

### ఏం చేసుకుంటారో చేసుకోండంటూ ఎమ్మెల్యే వ్యాఖ్య

### బీజేపీలో కొందరు నేతలు పదవుల కోసం చూస్తూ మాట్లాడటం లేదన్న రాజాసింగ్

2

# హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

### అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం

### మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్

### రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ

### లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం

### రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

### రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్

### చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి

..మిగతా 2లో



## మాగంటి కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు

# అండగా నిలబడాలి

### కేటీఆర్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

దివంగత మాగంటి గోపీనాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దివంగత నేత మాగంటి గోపినాథ్‌ను స్మరించుకున్న కేటీఆర్, ఎవరూ కోరుకోని ఉప ఎన్నిక ఇదన్నారు. గోపినాథ్ హఠాత్తుగా దూరమవుతారని ఊహించలేదని చెప్పారు. తన ఇబ్బందులను గోపినాథ్ ఎన్నడూ తమతో పంచుకోలేదన్నారు. రాజకీయ నాయకుల జీవితాలు బయటకి కనిపించేలా ఉండవన్న విషయం గోపినాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా

..మిగతా 2లో

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు

# మరింత ముమ్మరం



### అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న

..మిగతా 2లో

## ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం

### 'రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం మోదీ, షాకు లేదు': ఖర్గే ఆరోపణలు

### వాటిని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని స్పష్టీకరణ

### ప్రధాని మోదీ, అమిత్ షాలపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే

2





## నేపాల్ తాత్కాలిక సారథిగా సుశీలా కర్కీ?

### 'జెన్-జడ్' చర్చలు!

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత ముమ్మర చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్-జెడ్ ఉద్యమకారులు మొగ్గుచూపినట్లు తెలుస్తోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అవినీతికి వ్యతిరేకంగా నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్యమం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు

..మిగతా 2లో

# ట్రంప్ హెచ్చరికలు బేఖాతరు

**'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో భారత్-రష్యా సైనిక విన్యాసాలు**

**రష్యాతో కలిసి సైనిక విన్యాసాలు ప్రారంభించిన భారత్**

**'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో వారం రోజుల పాటు కసరత్తు**

**నిజ్నీ నగరంలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు**



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

అంతర్జాతీయంగా అమెరికా నుంచి తీవ్ర ఒత్తిడి ఎదురవుతున్నప్పటికీ, భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాతో స్నేహబంధాన్ని కొనసాగించేందుకే మొగ్గు చూపుతోంది. రష్యా నుంచి ఈరోజు 'ఎక్సర్‌సైజ్ జాపడ్' పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను ప్రారంభించాయి.

రష్యాలోని నిజ్నీ నగరంలో ఉన్న ములినో ట్రైనింగ్ గ్రౌండ్‌లో ఈ విన్యాసాలు జరుగుతున్నాయి. సెప్టెంబర్ 10 నుంచి 16వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కసరత్తు కొనసాగుతుంది. ఇందుకోసం 65 మంది సభ్యులతో కూడిన భారత సైనిక బృందం ఇప్పటికే రష్యా చేరుకుంది. ఉగ్రవాద నిరోధక చర్యలు, సంప్రదాయ యుద్ధ రీతుల్లో ఆధునిక వ్యూహాలను పరస్పరం పంచుకోవడం ఈ విన్యాసాల ముఖ్య ఉద్దేశమని భారత రక్షణ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కసరత్తు వల్ల ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, పరస్పర విశ్వాసం, సహకారం మెరుగుపడతాయని పేర్కొంది.

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండటంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర అసహనంతో ఉన్నారు. ఈ కారణంగానే భారత్‌పై ఆయన 50 శాతం సుంకాలను విధించారు. ఇటీవల జరిగిన ఎస్‌సీఓ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశం కావడం ట్రంప్ ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఈ క్రమంలో భారత్‌పై 100 శాతం సుంకాలు విధించాలని ఐరోపా దేశాలపై కూడా ఆయన ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

అయితే, ఈ అంతర్జాతీయ ఒత్తిళ్లను పట్టించుకోని భారత్, తన జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోంది. రష్యాతో మైత్రిని కొనసాగించాలనే తన నిబద్ధతను చాటుతూ తాజా సైనిక విన్యాసాలను చేపట్టినట్లు స్పష్టమవుతోంది.

## మాగంటి కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలి

**మొదటి పేజీ తరువాయి...**
నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారన్న కేటీఆర్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచారన్న కేటీఆర్, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలని సూచించారు. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయాలని సూచించారు. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్ నగర్ డివిజన్ ఇంచార్జీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పి. విష్ణువర్ధన్ రెడ్డి, కోరుకంటి చందర్, దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేపాల్ తాత్కాలిక సారథిగా సుశీలా కర్కీ?

**మొదటి పేజీ తరువాయి...**

రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు జరిపారు. కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆయన నుంచి స్పందన రాలేదని తెలిసింది.

### ఆర్మీ చీఫ్ వెనక హిందూ రాజు ఫొటో: నేపాల్ సంక్షోభం వేళ ఇది దేనికి సంకేతం..?

దీంతో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు 'జెన్-జెడ్' ప్రతినిధులు మొగ్గుచూపినట్లు నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్యతలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే.. తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్‌తో భేటీ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటుందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### ఎవరీ కర్కీ..?

సుశీలా కర్కీ (72)కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు.

### 25 మంది మృతి..

నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్లు తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్‌బాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటున్నట్లు తెలిసింది. నేపాల్‌లో ఆందోళనలు అదుపులోకి రాకపోవడంతో సైన్యం నిరవధిక కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్

**మొదటి పేజీ తరువాయి...**

విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు-, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు-సమాచారం. లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ-' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు-, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్‌లోని జునాగఢ్‌లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు.

"ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు."

అటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మోజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.

అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్‌లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

### రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ

పార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్‌సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. %దీజీణ%కి చెందిన ఏడుగురు, %దీ=నా% 4, శిరోమణి అకాలీదళ్‌కు చెందిన ఒకరు ఓటింగ్‌కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్‌కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఆ మేరకు తగ్గాయి.

## 40 ప్రాంతీయ పార్టీల ఆదాయం రూ.2,532 కోట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం) 2023-24 ఆర్థిక సంవత్సరంలో 40 ప్రాంతీయ పార్టీలు రూ.2,532.09 కోట్ల ఆదాయాన్ని ప్రకటించాయి. ఈ నిధుల్లో 70 శాతానికి పైగా ఎన్నికల బాండ్ల ద్వారా అందాయి. దేశంలోని 40 ప్రాంతీయ పార్టీల ఆదాయ, వ్యయాలను అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విశ్లేషించింది. ఎన్నికల సంఘం(ఈసీ)కి సమర్పించిన ఆడిట్ నివేదికల ప్రకారం భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అత్యధికంగా రూ.685.51 కోట్ల ఆదాయాన్ని ప్రకటించింది. తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) రూ.646.39 కోట్లు, బీజూ జనతాదళ్ (బీజేపీ) రూ.297.81 కోట్లు, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రూ.285.07 కోట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ రూ.191.04 కోట్ల ఆదాయంతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి. 40 ప్రాంతీయ పార్టీలు ప్రకటించిన మొత్తం ఆదాయంలో ఈ ఐదు పార్టీల ఆదాయం వాటా 83.17 శాతం. కాగా, 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం 45.77 శాతం మేర పెరిగిందని ఏడీఆర్ తెలిపింది. ఆ ఆర్థిక సంవత్సరంలో ప్రాంతీయ పార్టీల మొత్తం ఆదాయం రూ.1,736.85 కోట్లుగా పేర్కొంది. టీఎంసీకి రూ. 312.93 కోట్ల మేర ఆదాయం పెరిగింది. టీడీపీ, బీజేపీ కూడా గణనీయమైన ఆదాయ పెరుగుదలను నమోదు చేసినట్లు వెల్లడించింది. మరోవైపు తమ ఆదాయంలో కొంత భాగాన్ని ఖర్చు చేయలేదని 27 ప్రాంతీయ పార్టీలు ప్రకటించాయి. బీఆర్ఎస్ ఖర్చు చేయని ఆదాయం రూ.430.60 కోట్లు, టీఎంసీ రూ. 414.92 కోట్లు, బీజేడీ రూ. 253.79 కోట్లు మేర ఆదాయాన్ని ఖర్చు చేయలేదు. వైఎస్సార్ కాంగ్రెస్, ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), జనతాదళ్ (యునైటెడ్) సహా 12 పార్టీలు తమ ఆదాయం కంటే ఎక్కువ ఖర్చు చేశాయి. ఆదాయం కంటే సుమారు 55 శాతం ఎక్కువ ఖర్చులు వైస్సార్ కాంగ్రెస్ చూపింది. గోవా ఫార్వర్డ్ పార్టీకి ఎలాంటి ఆదాయం లేనప్పటికీ రూ.1.56 లక్షల వ్యయం ప్రకటించింది. కాగా, బీఆర్ఎస్, టీఎంసీ, బీజేడీ, టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్, డీఎంకే సహా పది పార్టీలు ప్రకటించిన మొత్తం ఆదాయంలో రూ. 2,117.85 కోట్లు (83.64 శాతం) స్వచ్ఛంద విరాళాల నుంచి వచ్చాయి. ఇందులో ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చిన విరాళాలు రూ. 1,796.02 కోట్లు (70.93 శాతం). మరోవైపు ఏడీఆర్ ఆర్టీఏ దరఖాస్తుకు ప్రతిస్పందనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సమాచారం ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని రాజకీయ పార్టీలు రూ. 4,507.56 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను తిరిగి పొందాయి. ఇందులో దాదాపు 55.99 శాతం (రూ. 2,524.14 కోట్లు) జాతీయ పార్టీలు, 39.84 శాతం (రూ. 1,796.02 కోట్లు) ప్రాంతీయ పార్టీలు సేకరించాయి.

## రాజీనామా ప్రసక్తే లేదు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోమారు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎమ్మెల్యే పదవికి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరేమి చేసుకుంటారో చేసుకోండంటూ తీవ్రంగా స్పందించారు. తన రాజకీయ వైఖరిపై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తనను వరుసగా మూడుసార్లు గోషామహల్ నియోజకవర్గ ప్రజలే గెలిపించారని అన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ తనకు ఏ విధమైన మద్దతు ఇవ్వలేదని విమర్శించారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా ఇచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తాను చెప్పిన మాటల్లో ఏమైనా తప్పు ఉందా అంటే బీజేపీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చునని అన్నారు. కొంతమంది పార్టీ పెద్దలకు భయపడి ఏమీ అనలేకపోతుండవచ్చునని రాజాసింగ్ అన్నారు. వారికి పదవి భయం ఉండవచ్చునని, కానీ తనకు ఎలాంటి పదవి ఆశ లేదని స్పష్టం చేశారు. తాను చేసే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలకు మద్దతుగా ఉంటుందని అన్నారు. తన వైఖరి భిన్నంగా ఉంటుందని రాజాసింగ్ స్పష్టం చేశారు. పార్టీ పెద్దలు ఎప్పుడు తప్పు చేసినా, తాను కచ్చితంగా ఎదురు తిరిగి ప్రశ్నిస్తానని ఆయన వెల్లడించారు. పార్టీ ప్రయోజనాల కంటే ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అందుకోసం ఎవరితోనైనా పోరాడతానని ఆయన పేర్కొన్నారు. తనకు ఢిల్లీ పెద్దలు తరుచూ ఫోన్ చేసి మాట్లాడుతారని, తనకు అధిష్ఠానం పెద్దల ఆశీర్వాదం ఉందని ఆయన అన్నారు. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతానని వ్యాఖ్యానించారు. తాను ఎప్పటికీ బీజేపీ నేతనేనని, కానీ సెక్యులర్ వాదిని మాత్రం కానని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలలో చేరేది లేదని తేల్చి చెప్పారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యోగి ఆదిత్యనాథ్ తనకు ఫోన్ చేసి తిట్టారని అన్నారు. తాను చేసే కామెంట్స్ పార్టీపై కాదని, కొందరు నేతలపై మాత్రమే అన్నారు. కార్యకర్తలు ఆందోళన చెందవద్దని, ఢిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. కిషన్ రెడ్డి తన పదవికి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని చెప్పారు.

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు-పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు- తెలుస్తోంది.

## వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు మరింత ముమ్మరం

**మొదటి పేజీ తరువాయి...**

సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు-, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్బి ,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## బసాపూర్‌లో పామ్ ఆయిల్ మొక్కలను నాటిన భూ యజమాని వెంకటేశ్వరమ్మ

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం): పామ్ ఆయిల్ మొక్కల పెంపకం రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని గద్వాల నియోజకవర్గం ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. బుధవారం గద్వాల మండలం బస్వాపూర్ గ్రామ పరిధిలో మేకల వెంకటేశ్వరమ్మ పొలంలో హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి శశిధర్ గౌడ్ లతో కలిసి పామ్ ఆయిల్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ... రైతులకు పామాయిల్ తోట పెంపకం వల్ల ఎంతో ఆర్థిక పురోభివృద్ధి సాధించటానికి దోదపడుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పామ్ ఆయిల్ మొక్కలను పెంచుతున్న రైతులకు ఎన్నో ప్రోత్సాహకాలు అందజేస్తుందన్నారు. సన్న చిన్న కారు రైతులకు 100% సబ్సిడీ డ్రిప్పు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

# రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత

## దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి
## చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం
### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, బీసీ సంఘం నాయకులు

జనగామ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం): తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని... వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ వర్ధంతి కి అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే వివిధ శాఖల అధికారులు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత, దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి, చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం మని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి నరసింహ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగామ చైర్మన్ శివ రాజ్ యాదవ్, చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు శ్వేత, జనగామ జిల్లా టౌన్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహులు, నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అవినాష్, బిసి సంఘం అధ్యక్షుడు వీరస్వామి,బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాయ మల్లేష్,దిశా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే ఎస్వీ రెడ్డి

## రైతాంగ హక్కుల కోసం
# పోరాడిన తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న

### పాలకుర్తిలో వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామసెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం):జిల్లా లోని పాలకుర్తి మండల కేంద్రంలో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని బుధవారం పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఘనంగా విగ్రహాన్ని ప్రారంభించి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ... ఉయ్యాలవాడ నర్సింహా రెడ్డి సారథ్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల కోసం పోరాడిన తొలి స్వతంత్ర సమరయోధుల్లో వడ్డే ఓబన్న ఒకరని వ్యవసాయ భూములపై బ్రిటిష్‌లు విధించిన శిస్తు (పన్నులు) చెల్లించకుండా, ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు.. దేశ స్వేచ్ఛ కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయం అన్నారు.. యువత ఆయన ఆశయాలను అనుసరించి, దేశభక్తి స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, వడ్డే ఓబన్న కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని స్మరించు కున్నారు.



# విద్యార్థులకు షూ, పండ్లు పంపిణి

### రావుల వెంకట్ రంగారెడ్డి స్మారకార్థం పంపిణి
### హాజరైన మాజీ ఎమ్మెల్యే, మాజీ రాజ్యసభ సభ్యులు రావుల

కొత్తకోట, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ రావుల వెంకట్ రంగారెడ్డి జ్ఞాపకార్థంగా ఆయన సోదరుడు మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి కానాయపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు షూ, పండ్లు పంపిణి చేశారు. అదేవిదంగా పాఠశాల గదిలో ఏర్పాటు చేసేందుకు గోడ వాచ్ లను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావుల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లపుడు ఉ ఒటుందని చెప్పారు. పాఠశాల తరలింపు విషయంలో విద్యార్థులకు మంచి జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ విషయంలో ప్రభుత్వం మంచి చేస్తుందంటే అందుకు ఎవరు అడ్డుపడొద్దు మంచిని జరగనిద్దాం అని హితవు పలికారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు మా అన్న జ్ఞాపకార్థం ఏదైనా సాయం చేస్తామని చెప్పారు. గ్రామానికి మా వంతు సహకారం తప్పకుండ ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని పాఠశాలకు సంబందించిన ఏ అవసరం ఉన్న నాకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ యాదయ్య సాగర్, విశ్రాంత ఉద్యోగులు చంద్రశేఖర్, శంకర్ గౌడ్, ఉపాధ్యాయులు నిర్మల దేవి, అనిల్, రాజు, నాయకులు రవీందర్ గౌడ్, నర్సింహా గౌడ్, మంద ప్రశాంత్, ఉప్పరి శ్రీను, ఆకుల శ్రీను, టైలర్ కృష్ణయ్య గౌడ్, ప్రేమదానం, తిరుమలేష్, నందిమల్ల అశోక్, గౌస్, ఎం యుగంధర్ రెడ్డి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.ప్రేమలత అన్నారు. బుధవారం తమ ఛాంబర్ లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వి.శ్రీనివాస్ తో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ...లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు. సెప్టెంబర్ 13న శనివారం,గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో లోక్అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ పద్ధతిలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,అన్నిరకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని,డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు. రాజీ కుదిరితే,చెల్లించిన కోర్టు రుసుము కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందని పేర్కొన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు,కుటుంబపరమైన కేసులు,వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ,చెక్ బౌన్స్ కేసులు,రోడ్డు ప్రమాదాలు ఇతర కేసులపై సంబంధించిన కేసులను ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు. రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. గతంలో 8195 కేసులు పరిష్కరించి మన జిల్లా రాష్ట్రంలో 11వ స్థానంలో నిలిచిందని తెలిపారు. లోక్ అదాలత్ ప్రతి రోజూ అందుబాటులో ఉంటుందని, ప్రజలు తమ సమస్యలను జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంప్రదించవచ్చని,అథారిటీ వారు ఉచిత న్యాయవాదిని అందించి, పూర్తిగా ఉచితంగా సమస్య పరిష్కారానికి తగిన న్యాయ సహాయం కల్పిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా,సంతోషంగా జీవించాలని ఆమె కోరారు.



# రాష్ట్ర స్థాయి ఉత్తమ ప్రిన్సిపల్ మరియు వైస్ ప్రిన్సిపల్ సేవలకు ప్రభుత్వ ప్రశంశలు

### రాష్ట్ర రాజధాని లో మంత్రి చేతుల మీదుగా అవార్డ్ల ప్రదానం

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)గద్వాల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ ఎస్ వి వి సత్యనారాయణ మరియు వైస్ ప్రిన్సిపల్ మహమ్మద్ కలీంలు మంగళవారం రాష్ట్ర రాజధాని లో తెలంగాణ ప్రభుత్వం తరపున ఉత్తమ పురస్కారం అవార్డు లభించింది. ఈ మేరకు రాష్ట్ర పారిశ్రామిక ఉపాధి కల్పన శాఖ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ నేతృత్వంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఐటిఐ ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ కు తెలంగాణ ప్రభుత్వ అవార్డులను అందుకున్నారు.

# సెల్‌ఫోన్ పోయినా.. చోరీ అయినా వెంటనే పీఎస్‌లో ఫిర్యాదు చేయాలి

### కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు



కేటిదొడ్డి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు నెలల క్రితం పోగుట్టుకున్న సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీతో రికవరీ చేసి బుధవారం బాధితుడికి కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్వాల్ పాడు గ్రామానికి చెందిన సిద్దూ తన సెల్ ఫోన్ పోగొట్టుకోపోవడంతో రికవరీ చేసి బాధితుడికి అందజేసినట్లు తెలిపారు. మానవ జీవ నంలో ఫోన్ ఒక భాగమైన తరుణం లో ప్రజలు పలు కారణాల వల్ల ఫో గొట్టుకున్న తమ సెల్ ఫోన్లను సీఈ ఐఆర్ ఫోర్టల్‌లో వెంటనే ఫిర్యాదు చేస్తే రికవరీ చేసి బాధితులకు అందజేస్తామని ఎస్ఐ తెలిపారు.



# ఈనెల 12న జూనియర్ షూటింగ్ బాల్ సెలక్షన్స్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం) తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్ ఐలయ్య ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల్ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఈనెల 12 గద్వాల్‌లోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి జూనియర్ షూటింగ్ బాల్ బాల బాలికల ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎం. కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి మంజునాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటిన బాలబాలికలను ఎంపిక చేసి ఈ నెల 22నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో జరుగు రాష్ట్రస్థాయి జూనియర్ షూటింగ్ బాల్ పోటీలకు పంపుతామని వారు తెలిపారు. జిల్లా స్థాయి షూటింగ్ బాల్ ఎంపికలో పాల్గొను బాల బాలికలు 2006 ఏప్రిల్ ఒకటో తేదీ తరువాత జన్మించిన వారు అర్హులు అని, ఆసక్తిగల బాలబాలికలు బోనఫైడ్, ఆధార్ కార్డ్, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, క్రీడా దుస్తులతో పాల్గొనాలని వారు తెలిపారు.



వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నా జిల్లా కలెక్టర్

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు
# రుణాల మంజూరు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం): జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్యసాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని, ప్రాధాన్య రంగాలకి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి బ్యాంక్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్ కంట్రోలర్లతో కలిసి బ్యాంక్ రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సమీక్ష నిర్వహిస్తూ డీసీసీ%-%డీఎల్ఆర్సీ సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ సమావేశంలో పాల్గొని, బ్యాంకుల ద్వారా ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. అలాగే కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహిళా సంఘాలకు మరింత రుణాలును అలాగే ముద్ర, గృహ, పీఎం స్వనిధి రుణాలను ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీ లెవల్ లో మేళా లను నిర్వహించి వీధి వ్యాపారులకు వారి జీవనోపాధికై ఆర్థిక భరోసా ని అందించాలన్నారు. మత్స్యకార సంఘాలకు రుణాలను పెంచాలని, పశుసంవర్ధక, హస్తకళల రంగాలకు కూడా రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. పీఎం కుసుం, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాల అమలులో బ్యాంకులు సహకరించాలని ఆదేశించారు. జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ 2025%-%26 ప్రకారం మొత్తం లక్ష్యం రూ. 5432.14 కోట్లు కాగా, జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో రూ.1206.88 కోట్లు సాధించనట్లు తెలిపారు. పంట రుణాల కింద రూ.398.18 కోట్లు, మహిళా సంఘాలకు రూ.107.41 కోట్ల రుణాలు ,వ్యవసాయ రుణాలు మొత్తం రూ.757.63 కోట్లు,ప్రాధాన్య రంగ రుణాలు రూ.897.83 కోట్లు,అప్రాధాన్యత రంగానికి రూ.309.05 కోట్లు మంజూరయ్యారన్నారు. బ్యాంక్ ల పరిధిలో..ఎన్ఎఫ్బిఎస్ పథకం మీద విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లా లో చేపట్టే వివిధ సామజిక కార్యక్రమాలల్లో బ్యాంక్ అధికారులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో వసంత, ఎల్డీఎం మూర్తి, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ ఏజీఎం రవి, డీఏఓ అంబికా సోనీతో పాటు వివిధ బ్యాంకుల మరియు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి నియోజకవర్గ పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసిన బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ ని టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. అదేవిధంగా రాబోయే బతుకమ్మ పండుగ, దసరా పండుగకు కావాల్సిన ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక చవితి నిమజ్జనానికి సకల సౌకర్యాలతో, శాంతియుతంగా జరిగినందుకు ధన్యవాదాలు తెలిపారు.



## కూలీలపై పిడుగు

### ముగ్గురు మృతి... నలుగురికి గాయాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)అయిజ మండలం భూంపురం గ్రామ శివారులో బుధవారం సాయంత్రం పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందగా మరో నలుగురికి గాయాలయ్యాయి. గ్రామస్తులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఐజ మండలం భూమ్‌పురం గ్రామానికి చెందిన తిమ్మప్ప అనే రైతు పొలంలో ఏడుగురు కూలీలు సీడ్ పత్తి పంట పొలంలో కూలీ పనులు చేస్తున్నారు. చినుకులతో మొదలైన వాన ఒక్కసారిగా జోరందుకుంది. కూలీలందరూ సమీపంలో ఉన్న వేప చెట్టు కిందకి వెళ్లారు. కాసేపటికి వారు నిలుచున్న చెట్టు మీద పిడుగు పడడంతో భూంపురం గ్రామానికి చెందిన సర్వేష్ (19), పార్వతి (28), పులికల్ గ్రామానికి చెందిన సౌభాగ్యమ్మ (45) మృత్యువాతపడ్డారు. గ్రామానికి చెందిన భార్య భర్తలు రాజు, జ్యోతితో పాటు కావ్య, తిమ్మప్పకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన మృతులు, గాయపడ్డ వారిని ఐజలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన రాజు, జ్యోతి, తిమ్మప్ప, కావ్యకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ఆసుపత్రికి తరలించారు. పిడుగుపాటుకు మృతి చెందిన సర్వేశ్, పార్వతి, సౌభాగ్యమ్మ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న మృతుల కుటుంబీకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి తరలివచ్చారు. విషయం తెలుసుకున్న అయిజ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. పిడుగు పడి ముగ్గురు మృతి చెందడంతో అయిజ మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## గద్వాల్ పట్టణంలో పెండింగ్ స్కాలర్షిప్‌లపై ఏబీవీపీ విద్యార్థుల బిక్షాటన



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)విద్యార్థుల బలిదానాలపై నిర్మించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పట్టిన గతే ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పట్టిస్తామని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) గద్వాల్ నగర అధ్యక్షుడు నరేష్ పటేల్ హెచ్చరించారు. స్కాలర్షిప్ ప్రభుత్వ బిక్ష కాదు విద్యార్థుల హక్కు అనే నినాదంతో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను ప్రభుత్వం వెంటనే విడుద చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గద్వాల్ ఆర్టీసీ బస్టాండ్ లో ఏబీవీపీ విద్యార్థులు భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కెసిఆర్ స్కాలర్షిప్ లపై తీవ్ర నిర్లక్ష్యం కారణంగా గత ఎన్నికల్లో విద్యార్థుల దెబ్బకు కేసిఆర్ ప్రభుత్వం పడిపోయిందని ఇప్పుడు అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టబోతుందని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను మంజూరు చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వానికి విద్యార్థులు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. విద్య వ్యవస్థను గత నాలుగు సంవత్సరాలుగా నిర్వీర్యం చేస్తూ వస్తున్నారని ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో ఉద్యమాన్ని తీవ్రతనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఎల్ డి కళాశాల అధ్యక్షులు రఘువంశీ, సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్, నరేష్ ,మనోజ్ సూర్య తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం

### కార్పోరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)క కెపిహెచ్ పి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా వసంత నగర్, 5వ ఫేస్, 6వ ఫేస్ నందు పలు సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన అనంతరం వార్డ్ ఆఫీస్ మరమ్మతులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కెసిఆర్ సారధ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో డివిజన్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకున్నామని దాదాపు 80 శాతం పనులు పూర్తి చేసుకోగలిగామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, మహిళనాయకులు, కార్యకర్తలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాటన్ని, మత రంగు పుస్తున్న మతోన్మాదలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పుతారు

### సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10 (నమస్తే ఉదయం)సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో దిల్కుష్ నగర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవల సందర్భంగా చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సభ నిర్వహించారు. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఈ సత్యం హాజరై మాట్లాడుతూ సాయుధ పోరాటా చరిత్రను మతోన్మాద పార్టీ మతకోణంలో చూస్తూ మత రంగ పుస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని ప్రజలు తగిన బుద్ధి మతోన్మాదులకు చెప్పాలని అన్నారు. ఈ సాయిధ పోరాటంలో పాత్రలేని మతోన్మాదులు, మతకోణంలో చూస్తూ వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సాయుధ పోరాటం 1946లో ప్రారంభమై స్వాతంత్రం అనంతరం 1951 వరకు సాయుధ పోరాటం జరిగిందని, ఈ చరిత్ర వాస్తవమని ఇలాంటి చరిత్రను వక్రీకరిస్తే తగిన బుద్ధి తప్పకుండా చెప్తామని అన్నారు. మతరంగు పూలుస్తూ రాజకీయ పబ్బం కోసం ఇలా వివరించడం అనేది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. జానప నేని ప్రతాప్ రెడ్డి, ఇసునూరి రామచంద్ర రెడ్డి అరాచకాల కు వ్యతిరేకం గా వెట్టి చాకరికి వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కాలవాలని 10లక్షల ఎకరాలను భూస్వాముల నుండి స్వాధీనం చేసుకోని పేద ప్రజలకు పంపిణీ చేసింది ఎర్ర జెండానే అని అన్నారు. ఐదు సంవత్సరాల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఐదు సంవత్సరాలు జరిగితే నైజాం ప్రభుత్వం చేతిలో మరణించింది 1500 మంది అయితే సర్దార్ వల్లభాయ్ పటేల్ మిలిటరీ చేతిలో 2500 మంది కమ్యూనిస్టు నాయకులు పేద ప్రజలని కాల్చి చంపేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సైన్యం నైజాం సర్కార్ ని ఓడిస్తే ఆ నైజాం రాజుకి రాజు ప్రముఖ్ (ప్రస్తుతం ఉన్నా గవర్నర్ లాగ) బిరుదు ఎందుకు ఇచ్చింది. అంటే విలీనం అయినట్లే గా చరిత్ర తెలవకుండా, చరిత్ర గురించి మాట్లాడడం మతోన్మాద బిజెపికి ప్రజలు తరిమి, తరిమి కొట్టె రోజు లు వచ్చాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ విజయ, మాధవి లత, నవీన గీత, సువర్ణ, పద్మ,జెరినా, రెహానా, మబ్జాన్, సునీత, నూర్జహాన్, చాన్ బేగం, రమాదేవి, చిన్నమ్మ, ధనుజ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న టీ ఎస్ ఎస్ ఓ ప్రతినిధులు

## టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన విద్యార్థులు

బుద్వేల్, సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం తెలంగాణ సామాజిక స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, టీఎస్ఎస్ఓ ప్రతినిధులు రమేశ్ గౌడ్, మీసాల వంశీ, రేవంత్ గౌడ్, లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

## ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ వైస్ చాన్సలర్ గా డాక్టర్ మెండు విష్ణువర్ధన్ రావు



డాక్టర్ మెండు విష్ణు వర్ధన్ రావు కు స్వాగతం పలుకుతున్న ఐ ఐ పి హెచ్ అధికారులు

బుద్వేల్, సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం) : హిమాయత్ సాగర్ సమీపంలో గల ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ గా డాక్టర్ మెండు విష్ణువర్ధన్ రావు నియమితులైనారు. ఈ విశ్వవిద్యాలయం పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కొనసాగుతుంది. డాక్టర్ మెండు విష్ణువర్ధన్ రావు ప్రస్తుతం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్ ) లో మెడికల్ స్టాటిస్టిక్స్ విభాగం డైరెక్టర్ గా పనిచేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రులైన డాక్టర్ మెండు విష్ణువర్ధన్ రావు ఎంఎస్సీ, ఎంటెక్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), స్టాటిటిక్స్ లో పీహెచ్ డీ వంటి ఉన్నత విద్యాభాసం చేశారు. ప్రభుత్వ, అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలలో మూడున్నర దశాబ్దాలకు పైగా విశేష సేవలందించినారు. గణిత శాస్త్రవేత్తగా, డేటా సైంటిస్టుగా డాక్టర్ మెండు విష్ణువర్ధన్ రావు బయో మెడికల్ ఇన్ఫర్మేటిక్స్, క్లీనికల్ ట్రయల్స్, న్యూట్రిషన్, కృతిమ మేదస్సు, బిగ్ డాటా అనలిటిక్స్ వంటి అనేక రంగాలలో విశేష అనుభవాన్ని కలిగి ఉన్నారు. క్లినికల్ ట్రయల్ రిజిస్ట్రీ ఆఫ్ ఇండియా బలోపేతానికి ఆయన డైరెక్టర్ గా ఉన్న సమయంలో చేసిన కృషి దేశవ్యాప్తంగా క్లినికల్ పరిశోధనలలో పారదర్శకత, నైతిక ప్రమాణాలను మెరుగుపర్చడంలో కీలకమైనదిగా గుర్తింపు పొందింది.



## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేయాలి: బొమ్మరాజు నరసింహ

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం) తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బిజెపి నాయకులు బొమ్మరాజు నరసింహ అన్నారు. బుధవారం గగన్ పహాడ్ ప్రధాన రహదారిపై చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బిజెపి నాయకులు, రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాడెం సుధాకర్, వల్లూరి బాబురావు, వల్లూరి శ్రీనివాస్, పడకంటి శంకర్, సి గండయ్య, వల్లూరి ఎల్లయ్య, జగన్, తాళ్లపల్లి మల్లేష్, విజయ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిమ్ ఏర్పాటుతో వ్యాయామానికి ఎంతో దోహదం: కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్



లక్ష్మీ నగర్ కాలనీలో జిమ్ ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం) కాలనీలలో గల పార్కులలో జిమ్ ఏర్పాటు చేయటం వల్ల వ్యాయామం చేసి ఆరోగ్యానికి దూదపడుతుందని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గౌరీ శంకర్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని లక్ష్మీ నగర్ పార్కులో కొత్తగా ఏర్పాటు అయిన జిమ్ ను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ... నేటి మానవ యాంత్రిక జీవితంలో వ్యాయామం ఎంతో అవసరమని అందుకోసం కాలనీవాసులు సమిష్టిగా జిమ్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు మ్యాడమ్ మధుసూదన్, బిజెపి జిల్లా కార్యదర్శి ఎం కొమురయ్య, డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎస్ వెంకటేష్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న మిలాద్ ఉన్ నబి ర్యాలీని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

### రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

బుద్వేల్, సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం) : ఈనెల 14న నిర్వహించ తలపెట్టిన మిలాద్ ఉన్ నబి ర్యాలీని ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ ముస్లిం సోదరులకు సూచించారు. బుధవారం పీడీపీ చౌరస్తాలో గల ఐ బి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో పోలీస్ అధికారులు ముస్లిం మత పెద్దలు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. పండుగలు భక్తి కోసం చేసుకునేవిగా ఉండాలన్నారు. అందరూ కలిసిమెలిసి ఉన్నప్పుడే పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, అత్తాపూర్ , మైలార్ దేవుపల్లి ఇన్స్ పెక్టర్ లు క్యాస్ట్రో, నాగేశ్వరరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




ఐ బి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో పోలీస్ అధికారులు



మాట్లాడుతున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ పెక్టర్ క్యాస్ట్రో లు

## అత్తాపూర్ ధోబి ఘాట్‌ను

# రజకులకు ఉపాధి కేంద్రంగా అభివృద్ధి చేస్తాం



రజక సంఘం భవనం ను ప్రారంభిస్తున్న రాజేంద్రనగర్, షాద్ నగర్ ఎమ్మెల్యే లు టి ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్



వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లు

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

### చాకలి ఐలమ్మ అందరికీ స్ఫూర్తి... షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

బుద్వేల్, సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ పెద్ద తాళ్లకుంట వద్ద ఉన్న ధోబి ఘాటును ఆధునిక హంగులతో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శ్రీరామ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మితమైన రజక భవన్ ను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కొండమీది నర్సింగ్ రావు అధ్యక్షతన ఏర్పాటైన సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తాళ్లకుంట ఒడ్డున రజకులకు ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమి పూర్తిగా రజకుల ప్రయోజనాల కోసమే ఉపయోగించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. కుంట పోను మిగిలిన రెండు ఎకరాల స్థలంలో రజకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడానికి ఆధునిక తరహా సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. సామాజికంగా , ఆర్థికంగా అణగారిన రజకులు ఒకవైపు ప్రభుత్వ సహాయం పొందుతూనే మరోవైపు ఆధునిక పోకడలను అందిపుచ్చుకొని నిరంతరం శ్రమిస్తూ ఉన్నత స్థాయికి రావాలని ఆయన ఆకాంక్షించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, భూమికోసం భుక్తి కోసం, దొరలు, నిజాం నవాబుల బానిస సంకెళ్ల నుంచి విముక్తి కోసం తెగించి పోరాడిన చాకలి ఐలమ్మ ను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . రజకులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న రాజేందర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన ప్రశంసించారు. అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత మాట్లాడుతూ వీరనారీమని చాకలి ఐలమ్మ జీవితం సమాజంలోని అన్ని వర్గాలకు ఆదర్శమని, మహిళలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఇతర నాయకులు అధికారుల సహకారంతో 20 లక్షల రూపాయల వ్యయంతో రజక భవన్ ను నిర్మించినట్టు వివరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆయన ఎమ్మెల్యేలకు నివేదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొండమీది హరినాథ్, శ్రీరామ వాషర్మెంట్ కో-ఆపరేటివ్ సొసైటీ నాయకులు అశోక్, శంకర్, సుధాకర్, ఎర్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ , శంకర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలను సుభాష్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి, ఎం కొమరయ్య, పెంటా రెడ్డి, సాబాదా విజయ్, సులిగ వెంకటేష్, సుధాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయుని ఆశీర్వాదం ఉండాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### రాజేంద్రనగర్ మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 10(నమస్తే ఉదయం)భారత దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు నివసించే రాజేంద్రనగర్ నియోజకవర్గం లో రాజేంద్రవద్ నియోజకవడ్డులో వారి పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులు అభినందనీయులని స్థానిక ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. విభిన్న మాతృలకులకు చెందిన విద్యార్థల పట్ల గురుతర బాధ్యత ప్రజా పాలనలో మరింత పెరిగిందవి ఆయన చెప్పాడు. గురు వారు మండల విద్యాధికారి కె. శంకర్ రాథోడ్ అధ్యక్షతన శ్రీదుర్గ కన్వెన్షన్ లో నిర్వహించిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈనందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. మాట్లాదుకూ తన బాల్యంలో పాఠశాలకు వెళ్లి చదవకపోతే టీచర్లు కొట్టేది, బడికి పోకపోతే అమ్మ తిట్టేది అంటూ చలోక్తిగా చెప్పి అందరిని ఆకర్షించారు. ఏమైన ఉపాధ్యాయుల ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాల్సిందేనని ఆయన అన్నారు. ఉద యం 8 నుంచి సాయంత్రం నాలుగు గంటల పాఠశాలలో విద్యార్థుల భవితనే పరమావధిగా ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. విద్యార్థులకు స న్న బియ్యం భోజనం అందించడంతో పాటు ప్రభుత్వం కావలసిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేసిందన్నాడు. చిన్న, చిన్న గదులలో ఉండే పద్మశాలిపురం, గణేష్ నగర్, మైలార్దేవ్పల్లి , శివరాంపల్లి తదితర ప్రభుత్వ పాఠశాలు తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన నా టి నుంచి ఊహించని విధంగా విశాల తరగతి గదులతో అభివృద్ధి చేయడం జరిగింటన్నాడు. ప్రైవేట్ పాఠశాలలోకు దీలుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనందిస్తుండడం సంతోషకరంగా ఉంద న్నాడు. ఉపాద్యాయులు అంటే తనకు ఎంతో గౌరవ మని,ప్రతి ఒక్కరూ చదువు చెప్పే గురువుల ఆశీర్వాదం పొందాలని చెప్పారు. అంతన ముందు రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్ మాట్లాడుతూ మండల పరంలో 89 వేల మంది మంది విద్యార్యలకు ఈ ఏడాది విద్యాబుశక్తులు చెబుతున్నానున్నారు. మండల పరిధిలో ప్రైవేట్ పాఠశాలల నిర్వాహసలు కూడా ప్రభుత్వ నిబంధనలు అమసరించి విద్యావ్యాప్తికి చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పాడు. 750 మంది ఉ పాధ్యాయులు ఉండగా వారిలో 35 మంది ఉత్తమ ఉ పాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. వారితో పాటు మిగతావారు కూడా నిష్ణాతులైన ఉ పాధ్యాయులేనని గుర్తు చేశారు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విద్యాభివృద్ధి పట్ల చూపే ప్రత్యేక శ్రద్ధ తన సర్వీసులో మరి ఎక్కడ చూడలేదు అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాద్యాయ సంఘం అధ్యక్షుడు కె. హనుమంతరావు, రంగారెడ్డి జిల్లా యుటిఎఫ్ అధ్యక్షుడు గోపాల్ నా యక్ గెజిటెడ్ హెడ్ మాస్టర్లు సుగుణ, బుక్య శ్రీను నా యర్. ఝాన్సీ, శ్రీలత, చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ మాస్టర్ రవి కుమార్, వివిధ ఉ పాద్యాయ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు సుదర్మన్, కె. వెంకటయ్య, మహేశ్వర్, వెంకటప్ప, ఎం. బాల క్రిష్ట, రహమాన్, మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల సంఘం ప్రతినిధులు ప్రభాకరాచారి, శ్రావణ్ కుమార్, ఎస్ఆర్. రజనీకాంత్, మల్లెల శ్రీనివాస్ రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మేనేజ్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగిస్తున్న ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్

## రక్షణ రంగంలో పనిచేస్తు పదవీ విరమణ కు దగ్గరలో ఉన్న వారికి జై జవాన్ జై కిసాన్ పేరుతో వ్యవసాయంలో శిక్షణ కార్యక్రమం



బుద్వేల్ సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం) : దేశంలో పదవీ విరమణ పొందడానికి దగ్గరలో ఉన్న ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాలలో పనిచేస్తున్న 43మంది అధికారులకు నాలుగు నెలల పాటు రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్) లో ఇవ్వనున్న జై జవాన్ జై కిసాన్ శిక్షణ కార్యక్రమాన్ని బుదవారం మేనేజ్ డైరెక్టర్ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ ప్రారంభించారు. ఈ శిక్షణలో వ్యవసాయం, మత్స్య , డైరీ, సేంద్రీయ ఎరువుల తయారీ(కాంపోస్టింగ్), పాలీహౌస్ సాగు, మార్కెటింగ్, ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజింగ్(ఎఫ్పీఓ), అగ్రి స్టార్టప్ తదితర అంశాలపై అవగాహన, శిక్షణ ఇస్తారు . ఉద్యోగ విరమణ అనంతరం భారత రక్షణ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు వ్యవసాయ రంగం ద్వారా దేశానికి, కుటుంబానికి, సమాజానికి మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ఈ శిక్షణలను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్టిలరీ సెంటర్ లెఫ్టినెంట్ కర్నల్ ఆకాష్ గేరా, మేనేజ్ కు చెందిన డాక్టర్ ఎన్ బాలసుబ్రమణ్యం, డాక్టర్ శ్రీ లక్ష్మీ, , ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో నాలుగు దళిత కుటుంబాలను కుల గ్రామ బహిష్కరణను ఖండించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ



శంషాబాద్, సెప్టెంబరు 10 (నమస్తే ఉదయం) జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన గాలి పల్లి అంజి తోపాటు అతని బంధువులైన నాలుగు కుటుంబాలను గ్రామస్తులు నిర్ణయించిన మేరకు వినాయక చందా ఇవ్వలేదని కక్షగట్టి కుల బహిష్కరణ చేయడమే కాక వారితో ఎవరు మాట్లాడినా వారిని కలిసిన రూ. 25 వేల జరిమానా విధిస్తామని సెప్టెంబర్ 8వ తేదీ ఉ దయం గ్రామంలో డప్పు చాటింపు చేయడం బాధాకరమని ఎస్సీ ఎస్టీ కమిషన్ తెలంగాణ రాష్ట్ర మాజీ సభ్యులు చిలక మర్రి నరసింహ అన్నారు. ఇది ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై జిల్లా పోలీస్ అధికారులతో, బాధితులతో మాట్లాడడం జరిగిందన్నారు. దళితులను కుల, గ్రామ బహిష్కరణ చేసిన నిందితులైన పదిమందిపై కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండడం కోసం యావత్ తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ ఐక్యమై కలిసిమెలిసి జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



బుద్వేల్ లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రజక సంఘం గ్రేటర్ కార్యదర్శి పెండ్యాల శ్రీధర్, తదితరులు



మైలార్ దేవుపల్లి శివాజీ చౌక్ వద్ద లక్ష్మిగూడ రజక సంఘం నాయకులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



గగన్ పహాడ్ లో వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న రజక సంఘం నాయకులు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733